(18)

# సుడిగాలిలోని దీపం

రచన :
శ్రీమతి ఆర్. వసంత

రాధాదేవి మీటింగ్ హాలులోనుండివచ్చి బాధగా తన కుర్చీలో కూర్చొని ఏదో పిచ్చిగా ఆలోచించసాగింది. అలాగ ఎంతసేపు ఆలోచించిందో తనకే తెలియదు.

తల ఎత్తి చూడగా, పరమశివం, రాఘవరావు, మరి కొందరు స్టాపువాళ్ళు నిలబడి తన్నే చూడసాగారు. మనసును తేలిక చేసుకోడానికి టేబుల్ మీదవున్న గ్లాసు మంచి నీళ్ళు త్రాగి. కాలీగ్లాసును టేబుల్ మీద వుంచింది. రెండు సెకండ్లు తర్వాత—

'ఏమిటి? అందరు వారివారి పనులువదలి, ఎందుకు వచ్చారు? అని అంటూవుండగా అందులో ఒక అతను ఎదో చెప్పబోయాడు. అతన్ని మాట్లాడనివ్వకుండా, 'మీరు చెప్పేది ఏదో నాకు అంతా తెలుసు. డైరెక్టర్సు మీటింగు జరుగుతోంది. ఇలాగ వారివారి పనులు వదలి వచ్చేస్తే వారేమనుకుంటారు! వెళ్ళండీ, వారివారి పనులు సక్రమంగా చేయండి' అన్నది.

అందరు బాధగా ఏమి చెప్పలేక వెళ్ళసాగారు. 'పరమశివంగారు రాఘవరావుగారూ, మీరు వుండండి. మీతో మాట్లాడాలి' అనడంతో వారిదువురు వెళ్ళకుండా రాధాదేవి ఎదుటకు వచ్చారు.

రాఘవరావు 'అమ్మా! మీరు రాజీనామా చేశారని విన్నాను'....అని అంటూ వుండగా....

రాధాదేవి లేచి బాధగా 'అవునండి! నేను మాత్రం మనం చేసేపని దైవంలాగా భావిస్తే బాగుంటుందా? కాని మనవారందరు దైవంలాగా, యీ మందిరాన్ని ఒక దేవాలయంలాగ భావించాలి, అలాగ కొందరు అనుకోటం లేదు, పైగా నా యింటిపరిస్థితులు బాగులేదండి. నా ప్రాణంలో ప్రాణం రవిబావ. మా మామయ్యను యింకా కష్టాలపాలు చేయకుండా వుండాలని, వారికి నా జీవితాంతం సేవ చేయాలని నిశ్చయించుకొన్నాను. నా నిశ్చయం మీకుమాత్రం సంతోషం కలిగిస్తుంది' అని అనడంతో రాఘవరావు మరేమీ మాట్లాడలేదు.

'పరమశివంగారూ! మీకు నా డ్యూటీని అప్పగించమని పైవారు వుత్తరవు. కాబట్టి రాఘవరావు ఎదుట మీకు నా డ్యూటీని తీసుకోండి. అని చటుక్కున, రహస్య ఫైల్సు ఒక్కొక్కటి వారికి చూపిస్తూ వాటిగురించి వివరిస్తూ అందజేయసాగింది. ఇంతలో శ్రీపాల్ మరికొందరు డైరక్టరు గదిలోకి వచ్చారు.

శ్రీపాల్ 'రాధాదేవిగారు! మీరు తొందరపడుతున్నారని అనుకొంటున్నాను. దయచేసి మీ రాజీనామాను వుపసంహరించుకోండి. మీలాంటివారు యీ కంపెనీకి ముందు ముందు ఎంతో అవసరం' అని అంటూవుండగా—

'మీకు తెలియదండి. మానవులకు ఆత్మాభిమానం కొందరికి వుంటుంది. వారు ఎప్పుడూ ఎటువంటి తప్పు చేయరు. వారు ఎవరికిని వారి ఆత్మాభిమానాన్ని చంపుకొని వుండలేరు. ఆవిధంగానే నేను యీసంస్థకు కష్టపడ్డాను. నాలాగే నాసోదరులు పని చేసేవిధంగా తీర్చి దిద్దాను. ఈ కంపెనీ పురోగమనానికి పాటుపడ్డాము. కాని....కాని .. నా కష్టాలు మరికొందరికి బాధగా వుండసాగింది.

అయినా వారికోసం కాదు. నా యింటిపరిస్థితులవలన, రాజీనామా చేయవలసి వచ్చింది, అని అన్నది.

శ్రీపాల్ 'అలాగయితే మీరు 2, 3 నెలలు సెలవు పెట్టవచ్చును కదా!' అన్నాడు.

ఇంతలో టైపిస్టు కాగితం ఒకటి టైపుచేసి ఇన్‌ఛార్జి ఆర్డరు తీసుకొని వచ్చింది. రాధాదేవి ఆ కాగితాన్ని తీసుకోని శ్రీపాల్‌తో 'సార్! మేనేజరుగా పరమశివంగారిని వుంచాలని ఆర్డరు టైపుచేశాను. దయచేసి యీ ఆర్డరులో సంతకం పెట్టండి. ప్లీజ్' అన్నది.

శ్రీపాల్ 'మీయిష్టం' అని సంతకం చేశాడు.

రాధాదేవి అందరి డైరక్టర్సునూచూచి 'డియర్ జంటిల్‌మెన్స్ ఆఫీసు అభివృద్ధిగురించి నా శాయశక్తులా ప్రయత్నించి అభివృద్ధిపరచాను. నా ప్రయత్నంలో ఏదైనా పొరబాట్లువుంటే క్షమించండి' అని కడసారిగా వారికి నమస్కరించింది.

శ్రీపాల్ బాధగా 'రాధాదేవిగారు! మీలాంటి మంచి వారిని యీ సంస్థ కోల్పోయింది. అయినా మీరు ఎక్కడ వున్నా చల్లగా, సంతోషంగా వుండాలని మా కోరిక. మీ రాజీనామాను మేము ఒప్పుకోము. మీరు ఎప్పుడు వచ్చినా యీ కంపెనీ మీకు ఎల్లవేళలయందునూ స్వాగతం పలుకుతుంది. మరల మీరు పనిలోనికి చేరవచ్చును. అని కడసారి షేక్‌హాండ్స్ ఇచ్చి పరమశివంవైపుచూచి, 'వారికి ఏది ఏది రావలసిందో వెంటనే సెటిల్ చేసి, వారి మనసు బాధ కలుగకుండా చేయండి' అని చెప్పి వెళ్ళిపోయాడు. మిగత డైరక్టర్సుకూడా, రాధాదేవికి కడసారి కరచాలనం చేసి, వెళ్ళిపోయారు.

పరమశివంకు తాను డ్యూటీ హేండ్ ఓవరు చేసు కొంటేను మనసులో తీరనిబాధ కలుగసాగింది. 'అమ్మా, రాధాదేవిగారు! మీరు మానుండి వెడలిపోతున్నారని తలచుకొంటే నాకే ఒక్కసారిగా ఏడ్వాలని బాధగా వుందమ్మా! అన్నారు.

రాధాదేవి. 'విచారించండి పరమశివంగారు! మీలో ఎక్కడో దాగివున్నశక్తి యిక యీసంస్థ అభివృద్ధికి ఉపయోగించండి. ఎక్కడికి పోతున్నాను. నాయింటికే కదా! దూర దేశాలకు పోవడంలేదు కదా? మీకేమైనా సలహాలు, సందేహాలు కావాలంటే నాకు వుత్తరం వ్రాయండి. తప్పక నా సహాయం వుంటుంది' అని కడసారిగా వారికి నమస్కరించింది. పరమశివం బాధగా ప్రతి నమస్కారం చేశాడు.

ముగ్గురూ గది నుండి బయటకు రాగానే స్టాఫ్ అందరి మొఖంలో బాధ, వేదన నిండిపోయింది. కొందరు ఏడ్చుకుంటూ, 'అమ్మా! మీరు మమ్మల్ని వదలి వెళ్ళకండి. మీరులేని యీ సీటులో పని చేయలేక పోతున్నాము' అన్నారు.

రాధాదేవి 'అలా అనకండి. నేను వున్నా, లేకున్నా నేను వున్నట్లే భావించి, పరమశివంగారు చెప్పే విధంగా మీ డ్యూటీ మీరు సక్రమంగా చేయండి. పరమశివంగారికి అన్నీ బాగా తెలుసు. పనులు ఎలాగా చేయాలో, అన్నీ తెలిసిన వ్యక్తి. కావున నా స్థానంలో వారిని వుంచాను. వారితో సహకరించి, యీ కంపెనీ అభివృద్ధికి పాటు పడండి. అప్పుడే మీరు బాగుగా వుండగలరు. ఇదే నాకు మీరు చేయవలసిన సహాయం' అని ప్రార్థించింది.

సూర్యారావు ఏడ్చుకుంటూ, అమ్మా! నా కన్నతల్లి కూడా యింతటి ఆదరం, ఆప్యాయత, ప్రేమ చూపించింది లేదు. అలాంటిమీరు నాగురించి ఎంతో మంచిని చేశారు. అలాంటి మీరు మమ్మల్ని వదలివెళ్ళడం మీకు బాగుందా?' అని నమస్కరిస్తూ కాళ్ళమీదపడి ఏడ్చాడు.

రాధాదేవి తవచేతులతో లేవదీసి. 'సూర్యారావు! నీవు చేసినపని నామంచికే జరిగింది. అయినా నీమీద ప్రత్యేక అభిమానం. బాధపడకు. యింతమంది ప్రేమాభిమానమే నాకు శ్రీరామరక్షగా, మీనుండి ఎక్కడకు పోలేను. కాని నా యీ ప్రయాణం నా మనశ్శాంతికోసం విచారించకు' అని వారినుండి వదలిపోలేక, అందరికి సలహాలు యిచ్చి, ఆఫీసు బయటరూముకు వచ్చింది. గోపిబాబు లోలోన ఏడుస్తున్నాడే కాని ఏమి మాట్లాడలేకపోయాడు,

ఇంతలో భాస్కర్ బాధగా నమస్కరిస్తు 'అమ్మా, నావలననేకదా! మీకు యింతటికష్టం వచ్చింది. నేనూ మీ తమ్ముడని భావించి నన్ను క్షమించండి. మీరు ఎన్నినెలలు సస్పెండ్ చేస్తేను ఒప్పుకుంటాను' ఎందుకంటే మీలాంటి మంచి మనసుగలవారు మాకు మంచినే చేస్తారు. గనుక నన్ను క్షమించి, మీరు మరలా మా కండ్లఎదుట వుండాలి. ప్లీజ్ మమ్మల్నివదలి వెళ్ళకండి' అని ప్రార్థించాడు ,

ఆ మాటలకు రాధాదేవి మనసులో కొంత సంతోషం కలిగింది. 'భాస్కర్! యీ ఆఫీసులో అందరిని బాగు పరచి వారి ఉద్యోగాన్ని సక్రమంగా చేసేవిధంగా చేశాను. కాని నీవుమాత్రం ఎక్కడ నా మాట వినకుండా, నిన్ను తీర్చి దిద్దలేక పోతానో అని మనసులో ఒకమూల బాధగా వుండసాగింది.

భాస్కర్! నీకు ఒకటి చెప్తున్నాను. మానవజీవితం ఎంతో విలువైనది. అందులో కాలమనేది మనకోసం ఆగదు. ఆ కాలానికి తగినట్లు ప్రతిమానవుడు ఏదో మంచి పని చేయాలి. అలాచేస్తే జీవితంలో మంచిని ప్రేమించ కలుగుతాము. మంచినే చేయగలం. నీవు యింకా అభివృద్ధిలోనికి రావలసినవాడివి. ఈ వయసులో కష్టపడి పని చేయాలని నా కోరిక. తప్పక నా కోరిక పరమశివంగారి సహాయ సహకారంతో చేస్తావుకదూ' అన్నది.

ఆ మాటలకు కన్నీళ్ల తుడుచుకొంటూ ' అలాగే' అన్నాడు. రాధాదేవి కడసారిగా భాస్కర్‌ను కౌగలించుకొని వీపునతట్టి అందరిదగ్గర సెలవు తీసుకొని వరాండాలోనికి వచ్చింది. డ్రైవరు రహీం ఏడ్చుకొంటూ 'అమ్మా! మీకు యీ రోజే కడసారి. మీ యింటికి తీసుక వెళ్ళుతాను' అన్నాడు రాధాదేవివద్ద. 'రహీం! నేను మీ మేనేజరును కాను' అన్నది.

పరమశివం 'అమ్మా! అలా అనకండి. దయచేసి మీరు కారులో వెళ్లాలి' అని డోరుతెరచి నిలబడ్డాడు. రాధాదేవి తాను ఏమీ మాట్లాడకుండా లోనికివెళ్ళి కూర్చున్నది. గోపిబాబును పిలిచి కూర్చోమన్నది. గోపిబాబు ఏమీ మాట్లాడకుండా ముందరి డోరుతెరచి కూర్చొన్నాడు. రహీం కారును కదిలించాడు.

(ఇంకా వుంది.)

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితం. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రము బాధ్యులు కాదు. -సంపాదకుడు.